బుధవారం 06.05.2026


INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 14 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

జగన్ వీకెండ్ రాజకీయ నాయకుడు. మోసాలు, అబద్ధాలే ఆయన రాజకీయాలకు ఆధారం. రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు దృష్టి లేదు. ఐదేళ్ల పాలనలో దోపిడీ మాత్రమే జరిగింది. వైసీపీ అసమర్థ పాలనతో వ్యవస్థలు దెబ్బతిన్నాయి. చంద్రబాబు విజన్ వల్లే ఐటీ రంగంలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.




**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**

# నిరుద్యోగ యువత భవితకు ఎమ్మెల్సీ ఆలపాటి భరోసా







కేంద్ర ప్రభుత్వ శాఖలు మరియు
ప్రభుత్వ రంగ సంస్థలలో
ఉద్యోగాల కోసం జరుగు పోటీ పరీక్షలకు

## Free Training for SKILL DEVELOPMENT

## "ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ"

[ఇంటర్, డిగ్రీ ఆపైన చదివినవారు అర్హులు]

:: BATCH-II ::

Register Now

For Online Entrance Exam

ప్రవేశ పరీక్ష కొరకు అభ్యర్థులు పైనున్న QR Code ను Scan చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనవి

ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష : 10-05-2026

శిక్షణ ప్రారంభం: 13-05-2026

శిక్షణా స్థలము:
HDFC బ్యాంక్ ప్రక్కన,
లక్ష్మీపురం మెయిన్ రోడ్,
గుంటూరు,



ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, MLC
Krishna & Guntur Graduates Constituency
Ex.Minister for Technical Education, A.P.

సమాచారం కొరకు:
73374 59888 95536 81118

# ప్రజల మనసులు గెలవండి..మళ్లీ, మళ్లీ మనల్ని గెలిపిస్తారు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మనం చేసిన అభివృద్ధి-సంక్షేమం ప్రజలకు వివరించండి.. అహంకారం వీడి సత్ప్రవర్తన, మంచి మాటలతో ప్రజల మనస్సులు గెలవండి. ప్రజలే మనల్ని మళ్లీ..మళ్లీ గెలిపిస్తారని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లి నివాసంలో టిడిపి క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులతో నిర్వహించిన కాఫీ కబుర్లు కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... --తెలుగుదేశం పార్టీ లీడర్లు, కేడర్ సమన్వయం చేసుకుంటూ అనునిత్యం ప్రజలతో మమేకం కావడం ముఖ్యం... గత ఎన్నికల్లో గొడ్డలి పార్టీ 151 నుంచి 11సీట్లకు దిగజారడానికి వారి అహంకారమే కారణం. ఎట్టి పరిస్థితుల్లో అహంకారం, దర్పం ప్రదర్శించకుండా ప్రజలతో గౌరవప్రదమైన భాషలో మాట్లాడి వారి మనసులు గెలవండి...అని సూచించారు.

**అభివృద్ధి-సంక్షేమంలో మనమే ఫస్ట్ :** ప్రస్తుతం దేశంలో రూ.4వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే... తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలందరికీ రూ.15వేల చొప్పున ఇస్తున్న రాష్ట్రం కూడా మనదే. ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను అమలు చేస్తున్నాం. ఆటోడ్రైవర్ల సేవలో, మత్స్యకార భరోసా వంటి పథకాలను కూడా ఇస్తున్నాం. పోలవరం పూర్తి కావస్తోంది. అభివృద్ధి జోరుగా సాగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. -- అని పేర్కొన్నారు.

**సానుకూల దృక్పథమే గెలుపు సూత్రం :** నెగిటివ్ ఆలోచనలు వద్దు, సానుకూల దృక్పథంతో పనిచేయడంలో మన అధినేత చంద్రబాబు గారిని ప్రతిఒక్క కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలి. ఎన్నికల్లో ప్రతిఓటు కీలకమే... తాజాగా జరిగిన తమిళనాడు ఎన్నికల్లో ఒక్కఓటుతో గెలిచిన ఎమ్మెల్యే కూడా ఉన్నారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకునికేడర్ పనిచేయాలి. పార్టీలో శిక్షణాతరగతులు నిరంతరం కొనసాగుతాయి. ఏడాదిలో 300రోజుల పాటు మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలకు తరగతులు నిర్వహిస్తాం. తెలుగుదేశం పార్టీ ఆరు శాసనాల్లో కార్యకర్తే అధినేత ఒకటి. చంద్రబాబు వద్ద ఇప్పుడు కోటరీలు లేవు, సామాన్య కార్యకర్త సైతం నేరుగా ఆయనను కలిసి సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంది. ప్రతివారం చంద్రబాబు గారైనా, తానైనా కేంద్ర కార్యాలయంలో కేడర్ కు అందుబాటులో ఉంటాం.మై టిడిపి యాప్ లో టాప్ -10 కేడర్ తో ప్రతి మూడునెలలకోసారి కలుస్తా. రాజకీయ పార్టీల చరిత్రలో ఇదివరకెన్నడూ లేనివిధంగా మండల పార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇన్ చార్జిలకు పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించాం. ప్రతి నాయకుడి పనితీరును అధినేత చంద్రబాబు గారు ప్రతి మూడునెలల కోసారి సమీక్షిస్తారు, పనిచేయకపోతే పదవులు పోతాయని నిర్మొహమాటంగా మాతో చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అందరూ పనిచేయాలి.

**తెలుగుదేశంలో వ్యక్తులు కాదు... పార్టీ శాశ్వతం :** తెలుగుదేశంలో వ్యక్తులు శాశ్వతం కాదు... పార్టీ శాశ్వతం. పార్టీలో ఈరోజు నాకు ఎవరితో విభేదాలు లేవు. సమస్య ఉన్నవారిని పిలిచి వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కరిస్తున్నా. ఏవైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై మాట్లాడి పరిష్కరించుకోవాలి. ప్రజల్లో పార్టీ ఇమేజ్ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 50 నియోజకవర్గాల్లో పర్యటించి, కార్యకర్తలను కలుసుకున్నా. 2027లోగా రాష్ట్రంలో అన్నినియోజకవర్గాల్లో పర్యటిస్తా. పార్టీ కేడర్ పై పెట్టిన 80 శాతం అక్రమ కేసులు ఇప్పటికే తొలగించాం, మిగిలినవి కూడా తీసేస్తాం. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేస్తాం. వివిధ కారణాలతో నాయకత్వంపై అలిగి ఇంట్లో పడుకోవడం వల్ల అంతిమంగా పార్టీ నష్టపోతుంది.

**పనిచేసేవారికి సముచిత స్థానం :** చంద్రబాబు, నేను పర్యటనలకు మా సొంత వాహనాలు వినియోగిస్తున్నాం. వ్యక్తిగత విదేశీపర్యటనలు మా సొమ్ముతోనే వెళుతున్నాం. మేం జవాబుదారీగా ఉంటున్నాం. కానీ ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వారి ఫేక్ ప్రచారాన్ని మనం వాస్తవ సమాచారంతో వెంటనే తిప్పికొట్టాలి. సోషల్మీడియాలో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియనంతగా ఫేక్ ప్రచారం జరుగుతున్న ఈ సమయంలో ప్రతి కార్యకర్త అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కార్యకర్తలు వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినపుడు గౌరవంగా వ్యవహరించాలని ఆదేశాలిస్తాం. దీర్ఘకాలంగా అధికారంలో కొనసాగేందుకు బిజెపి అమలుచేస్తున్న విధానాలను అధ్యయనం చేస్తున్నాం. మన పార్టీలో మై టిడిపి యాప్ మాదిరిగానే బిజెపిలో సరళ్ యాప్ ఉంది. కేంద్రమంత్రి నుంచి సామాన్య కార్యకర్త వరకు వారు చేసే రోజువారీ పనిని అందులో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. పనిచేసే ప్రతీ ఒక్కరినీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తాం- అని లోకేష్ భరోసా ఇచ్చారు.

## రాష్ట్రంలో పెట్టుబడుల స్వర్ణయుగం



(మొదటి పేజీ తరువాయి)

హర్యానాలోని గుర్ గ్రామ్ లో తయారీ యూనిట్, హైదరాబాద్ లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఈ సంస్థ కలిగి ఉంది.

**శ్రీసిటీలో వెయ్యి కోట్ల పెట్టుబడి, 3వేల మందికి పైగా ఉద్యోగాల కల్పన :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ సంస్థ తన నూతన తయారీ ప్లాంట్ ను ఏర్పాటుచేయనుంది. 2028 నాటికి మూడు దశల్లో సుమారు రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటుకానున్న ఈ ప్లాంట్ ద్వారా దాదాపు 3వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దేశంలో దీర్ఘకాలిక అభివృద్ధిలో భాగంగా క్యారియర్ సంస్థ శ్రీసిటీలో అత్యాధునిక స్మార్ట్ తయారీ యూనిట్ ను స్థాపించనుంది. ఈ ప్లాంట్ హెచ్ వీ ఏసీ, సంబంధిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడమే కాకుండా.. కార్యకలాపాల సామర్థ్యాన్ని, విస్తృతిని పెంచనుంది. ఈ యూనిట్ అత్యాధునిక మౌలిక వసతులు, ఆధునిక ప్లాంట్ఢమెషినరీ (ౄడవీ)తో ఏర్పాటుకానుంది. తద్వారా భవిష్యత్ కు సిద్ధమైన తయారీ సామర్థ్యాలు, సాంకేతిక సమన్వయం, పోటీ సామర్థ్యం కలిగిన వాతావరణం ఏర్పడుతుంది.

## రాష్ట్రానికి తరగని ఆస్తిగా ఇనుప ఖనిజం



(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలోని మొత్తం 17 ఐరన్ ఓర్ బ్లాకులకు గాను... ఇప్పటికే కేటాయించినవి మినహా, మిగిలిన బ్లాకులను వివిధ సంస్థలకు కేటాయించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. 2030నాటికి ఏడాదికి 30మెట్రిక్ టన్నులు, 2035నాటికి ఏడాదికి 113 మె.ట. ఇనుప ఖనిజం ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో ఐరన్ ఓర్ వినియోగం 4 రెట్లు పెరిగే అవకాశం ఉందని, రాష్ట్రాన్ని స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇనుప ఖనిజం లభ్యత అద్భుత అవకాశంగా చెప్పారు. ఈ రంగంలో రూ. 1.90 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.52 లక్షల ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని సీఎం అన్నారు. అలాగే, తక్కువ గ్రేడ్ మాగ్నటైట్ ఖనిజాన్ని ప్రాసెస్ చేయడానికి ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని నిర్దేశించారు. ఖనిజాల అన్వేషణ వేగంగా చేపట్టడంతో పాటు, లీజుల అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.

**2026-27లో 36 శాతం ఆదాయ వృద్ధి లక్ష్యం :** 2025-26లో లక్ష్యాన్ని మించి గనుల శాఖలో 108 శాతం ఆదాయాన్ని ఆర్జించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గనుల శాఖ రూ. 3,416 కోట్లు ఆదాయం సాధించింది. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 32 శాతం ఎక్కువ. ఒడిశా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి ప్రధాన ఖనిజ రాష్ట్రాల కంటే ఇది అత్యధిక వృద్ధి. 2026-27 సంవత్సరానికి గత ఏడాది కంటే 36 శాతం అధికంగా రూ. 4,650 కోట్ల లక్ష్యాన్ని సమీక్షలో నిర్ణయించారు. గనుల శాఖలో ఆదాయం పెంచేందుకు మైనింగ్ లీజుల ఆపరేషనలైజేషన్, లైమ్ స్టోన్ ఉత్పత్తి పెంపు, కొత్త లీజుల మంజూరు వంటి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## నాబార్డు క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

రుణ ప్రణాళిక గత ఏడాది రూ. 4.24 లక్షల కోట్లు ఉండగా... ఈ ఏడాది 20 శాతం పెంచి రూ. 5,11,491 కోట్లతో ప్రాథమిక రంగానికి రుణ ప్రణాళిక ప్రకటించింది. సాగుకు మొత్తం రూ. 2.55 లక్షల కోట్లు కేటాయించింది. ఇందులో పంట రుణాలు రూ. 1.66 లక్షల కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ. 34,972 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 8,265 కోట్లు, ఫిషరీస్‌కు రూ. 21,098 కోట్లు, హార్టికల్చర్‌కు రూ. 11,961 కోట్లు కేటాయించింది. హార్టికల్చర్‌లో రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు రూ. 5,313 కోట్లు కేటాయించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ. 9,957 కోట్లు, అనుబంధ కార్యకలాపాలకు రూ. 12,687 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసింది. అలాగే ఎంఎస్ఎంఈ లకు రూ. 1.64 లక్షల కోట్లు చొప్పున కేటాయించింది.

**హార్టికల్చర్‌కు అండగా నిలవండి.. :** నాబార్డు క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచనలకు మద్దతుగా ఉండాలని బ్యాంకులు, నాబార్డ్ ప్రతినిధులను సీఎం కోరారు. ఈ సందర్భంగా హార్టికల్చర్‌లో ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఏడాదికి 450 లక్షల మెట్రికల్ టన్నుల హార్టికల్చర్ ఉత్పత్తులు రాష్ట్రం సాధించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో వ్యవసాయం అందులోనూ... హార్టికల్చర్, ఆక్వాకల్చర్ కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం అన్నారు. దీనికి అవసరమైన పూర్తి సహకారాన్ని బ్యాంకులు, నాబార్డ్ అందించాలని సీఎం కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డు సీజీఎం ఎం.ఆర్. గోపాల్, జీఎం కెవిఎస్ ప్రసాద్, కెనరా, ఎస్బిఐ, ఎస్ఎల్‌బిసి, ఏపీజీబీ, ఏపీసీవోబీ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

### బిహార్ మంత్రివర్గ విస్తరణ... బీజేపీకి 12 మంత్రి పదవులు

**(మొదటి పేజీ తరువాయి) క్యాబినెట్ కూర్పు ఇదే.. :** విశ్వసనీయ వర్గాల సమాచారం, సామ్రాట్ చౌదరి మంత్రివర్గంలో బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్ విలాస్)కి 2, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎం నుంచి ఒక్కొక్కరికి చోటు కల్పించే అవకాశం ఉంది. జేడీయూకు చెందిన 8 మంది మంత్రులు తిరిగి అదే పదవుల్లో కొనసాగుతారని, కొత్తగా ఐదుగురికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వారిలో శ్వేత గుప్తా, భగవాన్ కుష్వాహ, రత్నేష్ సదా, షీలా మండల్, బులో మండల్ ఉంటారని తెలుస్తోంది. నితీశ్ కుమార్ రాజీనామాతో 2026 ఏప్రిల్‌లో బీహార్ ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడంతో స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి పదవికి నితీశ్ రాజీనామా చేశారు. దీంతో ఎన్డీయే ప్రభుత్వానికి బీజేపీ నేత చౌదరి సారథ్యం వహించేందుకు మార్గం సుగమమైంది. నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్‌కు మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వనున్నట్టు ప్రచారం జరిగినప్పటికీ, ప్రభుత్వంలో ఎలాంటి పాత్ర తీసుకునేందుకు నిశాంత్ నిరాకరించారు.

# పిడుగురాళ్ల ఆసుపత్రి రెడీ..



(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది నియామకాలు, కాలేజీ మరియు హాస్టళ్ల నిర్మాణ పనుల ప్రగతిపై మంత్రి సచివాలయంలో రెండుగంటలకు పైగా సమగ్రంగా సమీక్షించి అధికారులకు తగు అదేశాలు జారీచేశారు. అవసరాల మేరకు భారీ స్థాయిలో వివిధ కేటగిరిలో జరగాల్సి ఉన్న సిబ్బంది నియామకాల తీరుపై ఉన్నతాధికారులతో ఆరా తీశారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్ల అవసరాలను, ఇప్పటివరకు జరిగిన నియామకాలపై ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. డీఎంఈ, డీపీహెచ్, గుంటూరు రీజినల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో జరిగిన, జరగనున్న నియామకాల వివరాలను తెలుసుకున్న మంత్రి ఈ నెలాఖరులోగా నియామకాలను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిలో బోధనా సిబ్బందిని నియమించుకోవాలని మంత్రి సూచించారు.

**సివిల్ పనుల్లో వేగం పెరగాలి :** ఈ విద్యా సంవత్సరంలో ఎంబీబీఎస్ ప్రవేశాలకు అనుగుణంగా ఎన్ఎంసీ ప్రమాణాల మేరకు పూర్తిచేయాల్సిన వివిధ భవనాల నిర్మాణ పనుల తీరును మంత్రి లోతుగా సమీక్షించారు. కొన్ని ప్రధానమైన నిర్మాణ పనులను మరింత వేగిరపరిచి, ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి నిర్మాణ సంస్థ యాజమాన్యంతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి మే 20లోగా ప్రధాన నిర్మాణ పనులను పూర్తిచేయాల్సిన ఆవశ్యకతను తెలియచేశారు. కాలేజీ మరియు బోధనాసుపత్రులకు అవసరమైన పలు రకాల పరికరాలు మరియు ఫర్నిచర్ ఏర్పాటును సమీక్షించిన మంత్రి నిర్ణీత సమయంలో వీటిని ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు.

**ఆ ప్రాంత ప్రజలకు తెలియచేయాలి :** పిడుగురాళ్ల బోధనాసుపత్రిలో ఈ నెల 20 నుంచి ఓపీడీ సేవలు ప్రారంభంకానున్న విషయాన్ని ఆ ప్రాంత ప్రజలకు తెలియచేయాలని, అందుబాటులోనికి రానున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకునేదిశగా వారిలో అవగాహన కల్పించాలని, అందుకు తగ్గ కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా ప్రాంతాల ప్రజలు పిడుగురాళ్ల సర్వజన ఆసుపత్రికి వచ్చేందుకు అవసరాల మేరకు కొంతకాలం రవాణా సదుపాయం కల్పించాలని కూడా మంత్రి సత్యకుమాం యాదవ్ సూచించారు.

ఈ కళాశాల నిర్మాణానికి రూ.500 కోట్లతో పరిపాలనాపరమైన ఆమోదం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇదే కళాశాలకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం (సియస్ఆర్) కింద రూ.300 కోట్లు విడుదల కాగా ఇందులో రూ.195 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మిగిలిన వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.

ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఇంచార్జి డీఎంఈ డాక్టర్ రాధికారెడ్డి, డీపీహెచ్ డాక్టర్ పద్మావతి, గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణ, ఏపీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ నెహ్రూ, గుంటూరు రీజినల్ డైరెక్టర్ శోభాదేవి, గుంటూరు డిఎంహెచ్వో డాక్టర్ విజయలక్ష్మి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే జోన్ సాకారం




(మొదటి పేజీ తరువాయి)

ఈ రాయగడ డివిజన్ పరిధిలో కొరాపుట్-సింగపూర్ రోడ్, కొత్తవలస-కిరండుల్, కునేరు-థేరు వాలి, గుణుపూర్-పారలాఖేముండి వంటి ముఖ్యమైన రైల్వే మార్గాలు చేర్చబడతాయి. అదేవిధంగా విశాఖపట్నం డివిజన్ పరిధిలో ఇచ్ఛాపురం నుంచి పలాసా, విశాఖపట్నం, దువ్వాడ వరకు విస్తరించే ప్రధాన మార్గంతో పాటు విజయనగరం-కునేరు, నౌపాడ-పారలాఖేముండి, బొబ్బిలి-సాలూరు వంటి మార్గాలు ఉంటాయి. సింహాచలం నార్త్--దువ్వాడ బైపాస్, వడలపూడి-దువ్వాడ వంటి ఉప మార్గాలు కూడా ఈ డివిజన్‌లోకి వస్తాయి. మొత్తం మీద ఈ డివిజన్ సుమారు 463 కిలోమీటర్ల రైల్వే మార్గాన్ని కలిగి ఉంటుంది.

నిర్వహణ , ఆపరేషన్ల సమన్వయాన్ని దృష్టిలో ఉంచుకొని కొన్ని రైల్వే మార్గాలను ఒక డివిజన్ నుండి మరొక డివిజన్‌కు మార్చడం జరుగుతుంది. ఖుర్దా రోడ్ డివిజన్ పరిధిలో ఉన్న పలాసా-ఇచ్ఛాపురం మార్గాన్ని విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేయడం వంటి మార్పులు చేపట్టారు. అలాగే గుంటకల్, గుంటూరు, విజయవాడ , సికింద్రాబాద్ డివిజన్‌ల మధ్య కూడా కొన్ని మార్గాల పునర్విభజన జరుగుతుంది. దీనితో రైల్వే డివిజన్‌ల సరిహద్దులు కూడా కొత్తగా నిర్వచించబడతాయి. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా రైల్వే పరిపాలనలో సమర్థత పెరగడంతో పాటు సేవల వేగం, నిర్వహణలో సమన్వయం మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా అభివృద్ధి అవకాశాలు పెరిగి, విశాఖపట్నం ఒక ప్రధాన రైల్వే కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయం రైల్వే రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావించబడుతోంది.

### దక్షిణ తీర రైల్వే జోన్
## ఏపీ అభివృద్ధికి మైలురాయి



(మొదటి పేజీ తరువాయి)

మార్గాల పునర్విభజనతో రైల్వే సరిహద్దులు కొత్తగా నిర్వచించబడతాయని తెలిపారు. ఈ పునర్వ్యవస్థీకరణతో రైల్వే పరిపాలనలో సమర్థత పెరగడంతో పాటు సేవల వేగం, నాణ్యత మెరుగుపడుతుందని మాధవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి అవకాశాలు లభించి, లివిశాఖపట్నం ఒక ప్రధాన రైల్వే హబ్‌గా ఎదిగే దిశగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైల్వే రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## రాజధానిలో ల్యాండ్ పూలింగ్ వేగం పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరో 2-3 వారాల్లో రెగ్యులర్ సమావేశాలు నిర్వహిస్తామని, అంశాల వారీగా సమీక్ష చేసి పరిష్కారాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించామని వివరించారు. గ్రామ కంఠాల సమస్యలు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోయే నిర్వాసితుల ఇబ్బందులపై చర్చించామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఆదేశాలు ఇచ్చామని, 29 గ్రామాల్లో కమిషనర్ స్వయంగా పర్యటించాలని సూచించామని తెలిపారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని కూడా ఆదేశించినట్లు చెప్పారు.

ఆర్ ఫై జోన్ రద్దు- ల్యాండ్ పూలింగ్ వేగవంతం: ఆర్ ఫై జోన్‌ను వెనక్కి తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం మూడు గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ 40 శాతం పూర్తయిందని, కౌలు పెంపుతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ నెల చివరి నాటికి ల్యాండ్ పూలింగ్ 60 శాతం వం-కు పూర్తవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## బెంగాల్‌కు పరిశీలకుడిగా అమిత్ షా..

**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్ర పరిశీలకుడుగా బెంగాల్ కు అమిత్ షాను, సహ పరిశీలకుడిగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝిని బిజెపి అధిష్టానం నియమించింది. అలాగే అస్సాంకు జెపి నడ్డాను, సహ పరిశీలకుడిగా హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైని నియమించింది. బెంగాల్లో బిజెపి ఎమ్మెల్యేలు, అగ్రనేతలు అమిత్ షాను, మోహన్ చరణ్ తో సమావేశమై.. శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్నారు. ఇప్పటికే సిఎం రేసులో సువేందు అధికారి ఉన్నారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించిన రికార్డు ఆయనది. బహుశా బిజెపి ఆయనకే సిఎం పదవి కట్టబెట్టనున్నారని ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇక అస్సాంలో నడ్డాతో, సహపరిశీలకుడిగా నయాబ్ సింగ్ సై ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షిస్తారు. ఇప్పటికే సిఎం పదవిలో ఉన్న హిమంతబిశ్వ శర్మ బహుశా అదే పదవిలో కొనసాగే అవకాశం ఉంది.


# సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడను కాపాడండి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ని కలిశారు. ఈ సందర్భంగా థియేటర్ల పునరుద్ధరణ, మనుగడకు సంబంధించిన పలు కీలక అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దశాబ్దాలుగా సామాన్య ప్రేక్షకులకు అందుబాటులో ఉంటూ వినోదాన్ని పంచుతున్న సింగిల్ స్క్రీన్ థియేటర్లు ప్రస్తుతం మల్టీప్లెక్స్ ల పోటీ మరియు ఓటీటీల ప్రభావంతో మూతపడే దిశగా వెళు న్నాయని అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, మున్సిపల్ పన్నులు, కనీస నిర్వహణ ఖర్చులు భరించలేక ఎగ్జిబిటర్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని మంత్రి దుర్గేష్ కి వివరించారు. ప్రధానంగా ప్రస్తుతం ఉన్న నాన్ ఏసీ మెయింటెనెన్స్ ఛార్జీ రూ. 3 నుండి రూ. 7కి, ఏసీ థియేటర్లకు రూ. 5 నుండి రూ. 15కి పెంచాలని కోరారు. తద్వారా ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని వివరించారు. పెద్ద బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం అనుమతించే అదనపు ధరలో 20 శాతం వాటాను థియేటర్ల నిర్వహణ కోసం కేటాయించేలా ఉత్తర్వుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. థియేటర్లకు కమర్షియల్ విద్యుత్ ఛార్జీల నుండి ఉపశమనం కలిగించాలని మరియు మున్సిపల్ ఆస్తి పన్ను తగ్గించాలని కోరారు.

ఎగ్జిబిటర్ల సమస్యలను సావధానంగా విన్న మంత్రి కందుల దుర్గేష్ స్పందిస్తూ.. "సినిమా రంగంపై ఆధారపడిన వేలాది కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సింగిల్ స్క్రీన్లు తెలుగు సంస్కృతిలో ఒక భాగమని పేర్కొంటూ ఈ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సానుకూల పరిష్కారం లభించేలా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.ఎస్. ప్రసాదరావు (అలంకార్ ప్రసాద్), సభ్యులు గోరంట్ల బాబు(గోరంట్ల కాంపెక్స్, ఒంగోలు), గౌరీశంకర్ రాము(గుంటూరు గౌరీ శంకర్ థియేటర్)భగవాన్ (ఎస్వీ థియేటర్స్ జనరల్ మేనేజర్), ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



జగన్ వీకెండ్ రాజకీయ నాయకుడు. మోసాలు, అబద్ధాలే ఆయన రాజకీయాలకు ఆధారం. రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు దృష్టి లేదు. ఐదేళ్ల పాలనలో దోపిడీ మాత్రమే జరిగింది. వైసీపీ అసమర్థ పాలనతో వ్యవస్థలు దెబ్బతిన్నాయి. చంద్రబాబు విజన్ వల్లే ఐటీ రంగంలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



బుధవారం 06.05.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 14 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# రాష్ట్రంలో పెట్టుబడుల స్వర్ణయుగం



ఏపీకి ప్రతిష్ఠాత్మక సంస్థ క్యారియర్

శ్రీసిటీలో నేడు క్యారియర్ ఏపీ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి, 3వేల మందికి ఉద్యోగాల కల్పన

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : ప్రజాప్రభుత్వంలో రాష్ట్రంలో పెట్టుబడుల స్వర్ణయుగం నడుస్తోంది. దార్శనిక నేత చంద్రబాబునాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషితో ఏపీకి పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. గత 22 నెలల కాలంలో రాష్ట్రానికి 800 ప్రాజెక్టులు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక సంస్థ వచ్చింది. అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ రాష్ట్రంలో తన ఉత్పత్తి సంస్థను ప్రారంభించనుంది. నేడు శ్రీ సిటీలో క్యారియర్ ఏపీ పరిశ్రమకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. దేశంలో క్యారియర్ సంస్థ కార్యకలాపాలు ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నాయి. మిగతా 2లో...

## ప్రజల మనసులు గెలవండి..

## మళ్లీ, మళ్లీ మనల్ని గెలిపిస్తారు

86చేసిన అభివృద్ధి,సంక్షేమం జనంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కేడర్‌దే

పనిచేయని వారి పదవులు ఊడతాయని అధినేత హెచ్చరించారు

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం

టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులతో కాఫీ కబుర్లు సమావేశంలో టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్

వివరాలు 2

- రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.52 లక్షల ఉద్యోగాలకు అవకాశం
- సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ సిద్ధం చేయండి
- గనుల శాఖ సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- 2025-26లో లక్ష్యాన్ని మించిన మైనింగ్ రెవెన్యూ
- 2026-27లో రూ.4,650 కోట్ల ఆదాయార్జన లక్ష్యం



# రాష్ట్రానికి తరగని ఆస్తిగా ఇనుప ఖనిజం

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :రాష్ట్రంలోని ఇనుప ఖనిజ నిల్వలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని... అటు ఆదాయం, ఇటు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. గనుల శాఖపై క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఏపీఎండీసీ వైస్ చైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సుమారు 1,938 మిలియన్ టన్నుల వరకు ఐరన్ ఓర్ నిల్వలు కలిగి ఉండటంతో అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉందని సమీక్షలో సీఎం అన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుండగా, రాయలసీమలో జేఎస్‌డబ్ల్యు సంస్థ కూడా భారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని సీఎం అన్నారు. 2035 నాటికి వీటి సామర్థ్యం ఏడాదికి 20 మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని

2



## నాబార్డు క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ

- 2026-27 సంవత్సరానికి రూ.5.11 లక్షల కోట్ల రుణ ప్రణాళిక

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : నాబార్డు క్రెడిట్ ప్లాన్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. 2026-27 సంవత్సరానికి గాను రూ.5.11 లక్షల కోట్ల రుణ ప్రణాళికతో నాబార్డు అంచనాలు రూపొందించింది.

## బిహార్ మంత్రివర్గ విస్తరణ... బీజేపీకి 12 మంత్రి పదవులు



పాట్నా (జర్నలిస్ట్ ఫైల్) : బిహార్ లో ఎన్డీయే ప్రభుత్వం కీలకమైన మంత్రివర్గ విస్తరణను ఈనెల 7న చేపట్టనుంది. చారిత్రక గాంధీ మైదాన్‌లో మంత్రుల ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రితో సహా మంత్రివర్గంలో 36 మందికి అవకాశం ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, జేడీయూకు చెందిన ఉప ముఖ్యమంత్రులు విజయ్ కుమార్ చౌదరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్ కొత్త మంత్రివర్గంలో ప్రమాణ స్వీకారం చేశారు. రెండ్రోజుల క్రితం సామ్రాట్ చౌదరి ఢిల్లీలో కేంద్ర మంత్రి అమిత్‌షా, ఇతర బీజేపీ సీనియర్ నేతలను కలుసుకున్నారు. దీంతో మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. - 2లో...

## రాజధానిలో ల్యాండ్ పూలింగ్ వేగం పెంపు



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశమైంది. అనివార్య కారణాలు, అసెంబ్లీ సమావేశాల వల్ల కమిటీ భేటీ కొంత ఆలస్యమైందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఇటీవలే సీఆర్డీఏ కమిషనర్‌గా విజయరామరాజు బాధ్యతలు స్వీకరించినట్లు వెల్లడించారు. సోమవారం జరిగిన సమావేశంలో రాజధాని గ్రామాల సమస్యలపై కీలకంగా చర్చించామని మంత్రి తెలిపారు. ఎన్ఎస్పీ ప్రభావిత బాధితుల ఇళ్ల సమస్య, ఎఫ్-ఎస్ఐ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడామన్నారు. రాజధాని ప్రాంతంలో గ్రామీణ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు.

**క్షేత్రస్థాయి పర్యటనలకు ఆదేశం:** కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సమావేశంలో నిర్ణయించామని మంత్రి నారాయణ తెలిపారు. మిగతా 2లో...

## లోపలి పేజీల్లో

### 7న విజయ్ ప్రమాణస్వీకారం



చెన్నై(జర్నలిస్ట్ ఫైల్) : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక కావడంతో ఈనెల 7న కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేకపోయింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోంది.

### కూటమి అభివృద్ధిపై చర్చకు రెడీ



- వైసీపీకి మంత్రి సవిత సవాల్
- మీటరు రోడ్డు కూడా వేయలేని అసమర్థులు
- వైసీపీ నేతలపై మంత్రి సవిత విసుర్లు
- ఉన్న పరిశ్రమలనే రాష్ట్రం నుంచి తరిమేశారు...
- రోడ్డేసిన తరవాతే బూచేపల్లికి వచ్చా...
- రహదారులే అభివృద్ధికి రాచమార్గాలు : మంత్రి సవిత

శ్రీసత్యసాయి(జర్నలిస్ట్ ఫైల్): 'రహదారులు లేని గ్రామాలకు రోడ్లు వేస్తున్నాం... రహదారులే అభివృద్ధికి రాచమార్గాలు.. బూచేపల్లికి రోడ్డు వేసిన తరవాతే వస్తానని చెప్పాను... ఈరోజు చేసి చూపించాను...గత పాలకులు మీటరు రోడ్డు కూడా వేయలేదు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన చేసిన అభివృద్ధిపై నేను చర్చకు ఛాలెంజ్ చేస్తున్నాను... ప్లేస్ మీరు డిసైడ్ చేసినా... నేను డిసైడ్ చేసినా చర్చకు సిద్ధం...' అని వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు.

# పిడుగురాళ్ల ఆసుపత్రి రెడీ..

- మే 20 నుంచి వైద్య సేవలు ప్రారంభం
- నెలాఖరులోగా మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయాలి: మంత్రి సత్యకుమార్
- పిడుగురాళ్లలో ఎంబీబీఎస్ అడ్మిషన్లకు లైన్ క్లియర్!



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ విద్యా సంవత్సరం (2026-27)లో ఎంబీబీఎస్ ప్రవేశాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ ఆదేశాల మేరకు ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు మరియు వివిధ నిర్మాణాల పనులను వేగిరపరచడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ దిశగా పిడుగురాళ్ల బోధనాసుపత్రిలో ఈ నెల 20 నుంచి ఓపీడీ సేవలు ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారంనాడు ప్రకటించారు. మిగతా 2లో...

## దక్షిణ తీర రైల్వే జోన్

# ఏపీ అభివృద్ధికి మైలురాయి



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : భారత ప్రభుత్వం రైల్వే రంగంలో కీలక పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుడుతూ "దక్షిణ తీర రైల్వే" (సౌత్ కోస్ట్ రైల్వే) అనే కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు.

రైల్వే చట్టం, 1989 కింద అధికారిక గెజిట్ ద్వారా ప్రకటించిన ఈ నిర్ణయం 2026 జూన్ 1 నుంచి అమల్లోకి రానుండడం సంతోషకం మన్నారు. ఈ జోన్ ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌లలోని కొన్ని డివిజన్‌లను పునర్వ్యవస్థీకరించి ఈ కొత్త జోన్‌ను రూపొందించడం సమర్థవంతమైన పరిపాలనకు దోహదం చేస్తుందని మాధవ్ తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్‌లను కొత్త జోన్‌లో చేర్చడం, అలాగే ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖపట్నం డివిజన్‌గా మార్పు చేసి విలీనం చేయడం కీలక నిర్ణయాలుగా అభివర్ణించారు.

వాల్తేరు డివిజన్‌ను విభజించి ఒక భాగాన్ని "రాయగడ డివిజన్"గా ఈస్ట్ కోస్ట్ రైల్వేలో కొనసాగిస్తూ, మిగిలిన భాగాన్ని విశాఖపట్నం డివిజన్‌లి" గా మార్చి దక్షిణ తీర రైల్వేలో చేర్చడం ద్వారా నిర్వహణలో స్పష్టత, సమన్వయం పెరుగుతుందని ఆయన అన్నారు. రాయగడ డివిజన్ పరిధిలో కొరాపుట్--సింగపూర్ రోడ్, కొత్తవలస--కిరండుల్, కునేరు-థేరు వాలి, గుణుపూర్--పారలాఖేముండి వంటి మార్గాలు చేర్చడం, విశాఖపట్నం డివిజన్ పరిధిలో ఇచ్ఛాపురం నుంచి దువ్వాడ వరకు విస్తరించే ప్రధాన మార్గంతో పాటు అనుబంధ రైల్వే మార్గాలు ఉండడం ద్వారా రవాణా సదుపాయాలు మరింత విస్తరించనున్నాయని చెప్పారు.

ఖుర్దా రోడ్ డివిజన్ పరిధిలోని పలాసా-ఇచ్ఛాపురం మార్గాన్ని విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేయడం వంటి చర్యలు ఆపరేషన్ల సమన్వయానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. గుంటకల్, గుంటూరు, విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్‌ల మధ్య

# విశాఖ రైల్వే జోన్ సాకారం

- జూన్ 1 నుంచి 'దక్షిణ తీర రైల్వే' అమలు




విశాఖ (జర్నలిస్ట్ ఫైల్) :భారత ప్రభుత్వం రైల్వే రంగంలో కీలకమైన పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుడుతూ "దక్షిణ తీర రైల్వే" (సౌత్ కోస్ట్ రైల్వే) అనే కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారిక గెజిట్ ద్వారా ప్రకటించింది. రైల్వే చట్టం, 1989 కింద ఉన్న అధికారాలను వినియోగిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం 2026 జూన్ 1 నుండి అమల్లోకి రానుంది. ఈ కొత్త రైల్వే జోన్‌కు ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే , సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌లలోని కొన్ని విభాగాలను పునర్వ్యవస్థీకరించి కొత్త జోన్‌ను రూపొందిస్తున్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని గుంటకల్, గుంటూరు, విజయవాడ డివిజన్‌లను ఈ కొత్త దక్షిణ తీర రైల్వేలో చేర్చడం జరుగుతుంది. అలాగే ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్‌ను విభజించి, దాని ఒక భాగాన్ని విశాఖపట్నం డివిజన్‌గా మార్చి కొత్త జోన్‌లో విలీనం చేయనున్నారు.

వాల్తేరు డివిజన్ విభజన ఈ పునర్వ్యవస్థీకరణలో కీలక అంశంగా నిలిచింది. ఈ డివిజన్‌ను రెండు భాగాలుగా విభజించి, ఒక భాగాన్ని ఈస్ట్ కోస్ట్ రైల్వేలో కొనసాగిస్తూ "రాయగడ డివిజన్"గా కొత్తగా ఏర్పాటు చేస్తారు. మిగిలిన భాగాన్ని "విశాఖపట్నం డివిజన్"గా మార్చి దక్షిణ తీర రైల్వేలో చేర్చనున్నారు. మిగతా 2లో...

# బోయిని పేట లో నీటి వసతి కొరకు ప్రత్యేక చర్యలు

**మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో**



మంథని, మే 05 (జర్నలిస్ట్ ఫైల్) : వేసవి కాలము దృష్ట్యా నీటి యేదడి నివారణ చర్యల్లో భాగంగా మంథని పట్టణంలోని బోయిని పేట లో లక్ష్మి దేవర దేవాలయం వద్ద సింటెక్స్ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత నిర్వహించారు. తదుపరి మున్సిపల్ చైర్మన్ను స్థానిక కౌన్సిలర్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వేసవి కాలములో ప్రజలకు నీటి కొరత లేకుండా నివారణ చర్యలు చెప్పట్టడం జరిగింది, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ది దారునుకి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు నూకల కమల్, పెంటరి రాజు, ప్రజాప్రతినిధులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో కాంగ్రెస్ ఘన విజయం వెనుక రేవంత్ రెడ్డి, పొంగులేటి కృషి ఎంతో వుంది

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 05 (జర్నలిస్ట్ ఫైల్) : ఇటీవల కేరళ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం వల్లనే కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల కొత్వాల హర్షం తెలిపారు. ఎన్నికల ప్రచారం నిర్వహించి ఘన విజయంలో పాలుపంచుకున్న రేవంత్ రెడ్డి, పొంగులేటి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కేరళ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారనటానికి కేరళ విజయం నిదర్శనమని అన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకె మద్దతు తెలుపుతున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అనీ,దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఎన్నిక అవ్వడం ఖాయంఅనీ కొత్వాల అన్నారు.

# రామప్రభు ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు




మియాపూర్ మే 05 (జర్నలిస్ట్ ఫైల్) : అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ లో రెండు ప్రదేశాలలో గురునాదం చెరువు వద్ద అంగారా రెస్టారెంట్ ఎదురుగా చలివేంద్రాల కార్యక్రమం ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు శీతల పానీయాలు మజ్జిగ, రాగి జావ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చి వారికి ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, గంగాధర్, రఘునందన్ రెడ్డి, వినోద్, సుధీర్ కుమార్, మోహన్, ఉదయ్,బాబ్జీ, గిరి, వెంకటేశ్వర్లు, దయాకర్, సోమేశ్వర్, సాంబయ్య, రాజు ,రవి,సుప్రజ,లక్ష్మయ్య, శ్రీరాములు, కాంతయ్య, కృష్ణమూర్తి, ఖాజా తదితరులు కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు, ఏ ఆర్ పి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణ

**: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



(జర్నలిస్ట్ ఫైల్) : సంగారెడ్డి ప్రతినిధి జిల్లాలో నేటి నుండి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయా డివిజన్ పరిధిలోని ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను ఆయా వివరాలు అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ప్రజావాణితో పాటు ఆందోల్, సంగారెడ్డి డివిజన్లకు సంబంధించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్ కేంద్రాలలోని సబ్




డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయాలలో ప్రతి సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుపుతుందని తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి హాజరై తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే, డివిజనల్ స్థాయి అధికారులందరూ తమ తమ డివిజన్లలో తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరై, అందిన ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేసిన తర్వాత 30 రోజులలోపు పరిష్కరించాలని, ఏవైనా కారణాల వల్ల ఆలస్యం అయితే వాటిని స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో డివిజన్ వారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపైమొత్తం(134) ఫిర్యాదులు అందాయని, అందులో కలెక్టరేట్ కు 57 ఫిర్యాదులు , సంగారెడ్డి డివిజన్ కు 29, ఆందోల్ కు 02, నారాయణఖేడ్ కు 24, జహీరాబాద్ ప్రజావాణికి 22 ఫిర్యాదులు అందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బండి కుమార్ కు దక్కిన అరుదైన గౌరవం

**- నంది అవార్డు ప్రదానం చేసిన మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్**



ఖమ్మం,మే 05(జర్నలిస్ట్ ఫైల్): ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డు దక్కింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డును అందజేశారు. మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, యిమ్మడి సిల్వర్ గ్రూపు చైర్మన్ యిమ్మడి రమేష్, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు వంశీ రామరాజు, హైదరాబాదు బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ కవి యాకూబ్, హైదరాబాద్ ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ కుంభం రమేష్, డిప్యూటీ డైరెక్టర్, అనువాద శాఖ, జి.ఏ.డి సెక్రటేరియట్ హైదరాబాద్ వెలుగు నాగార్జున, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు మల్లెం రమేష్, సంగీత సారధి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పుసులూరి శ్రీలత, నవ్వుల రాజు, ఉత్సవ కమిటీ కన్వీనర్ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రముఖ భక్తిగీతాల గాయకులు నాగసాయి చేతుల మీదుగా ఆయనకు ఈ నంది అవార్డును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ తాను రాసిన వార్తలను గుర్తించి ఈ నంది అవార్డు ప్రదానం చేసినందుకు మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

**- గుర్తించిన సంస్థ మొగిలి ఎంటర్టైన్మెంట్స్**

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాల నుండి వివిధ చానెళ్లు, పత్రికలకు అంకిత భావం నిస్వార్థంతో సేవలందించారు. సమాజ చైతన్యానికి, మానవతస్ఫూర్తికి జన శ్రేయస్సు కోసం సంచలనాత్మక కథనాలతో ఆయన తనవంతుగా కలిగించిన చైతన్యానికి, రగిలించిన స్ఫూర్తితో విశేషకృషి చేశాదన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఇంతకాలం తను చేసిన సేవలకు స్పందించి తమ సంస్థ ఈ సత్కారం చేసిందన్నారు. ఇది ఒక పాత్రికేయుడిగా ఆయనకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేతలు కమతం రామకృష్ణ, కోప్పెర ఉపేందర్, రాష్ట్ర ముదిరాజ్ సేవా సంఘం చైర్మన్ కాశబోయిన అనంతరాములు, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# జర్నలిస్టు మధుసూదన్ ధన్యజీవి

**- సంతాప సభలో రాంనారాయణ**




ఖమ్మం,మే 05(జర్నలిస్ట్ ఫైల్): జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముఖ్య సమాచార అధికారి మారబోయిన మధుసూదన్ ధన్యజీవి అని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ తెలిపారు. అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తూ మధుసూదన్ వ్యవహరించారన్నారు. ఇటీవల మృతి చెందిన మారబోయిన మధుసూదన్ సంతాప సభ సోమవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు మధుసూదన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రాంనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో దశాబ్ద కాలం పాటు మధుసూదన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వార్తల ద్వారా కృషి చేశారన్నారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజంతో మమేకమైన మధుసూదన్ ఎందరికో ఆత్మీయుడిగా ఉన్నారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర నాయకునిగా నల్గొండ జిల్లా కార్యదర్శిగా పనిచేసి యూనియన్ బలోపేతం కోసం కృషి చేశారని రాంనారాయణ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ముఖ్య సమాచార అధికారిగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన సఫలీకృతులయ్యారన్నారు. జర్నలిస్టులు వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబం, ఆరోగ్య విషయాలపై దృష్టిసారించాలని రాంనారాయణ కోరారు. ఈ సభలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ నాయకులు ఎస్ కె మోహినుద్దీన్, మాధవరావు యోగినాటి, టిజెఎఫ్ నాయకులు గుద్దెటి రమేష్ బాబు ప్రసంగించగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి ఎన్. జనార్ధనాచారి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు



మే 05 (జర్నలిస్ట్ ఫైల్) సంగారెడ్డి ప్రతినిధి:. స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ ఆయనతో కలిసి పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. శనగ పంటను తెచ్చి నెలరోజులు అయినా ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా సక్రమంగా అందడం లేదని, అన్ని పంటలు కొంటామని చెప్పి రైతులను మోసం చేశారని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు అందించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సక్రమంగా కొనుగోలు చేయడం లేదని, 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు పూర్తిగా ప్రారంభం కాలేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అందుకే కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. సీఎం, మంత్రులు కొనుగోలు కేంద్రాలను సందర్శించలేదని ప్రశ్నించిన కేటీఆర్, సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, హార్ట్ స్ట్రోక్‌లతో రైతులు చనిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో ప్రభుత్వానికి రైతులపై ఉన్న ప్రేమ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని, అవసరమైతే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అవసరమైతే ఉక్కిరిబిక్కిరి చేస్తామని హెచ్చరించారు. వసరమైతే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అవసరమైతే ఉక్కిరిబిక్కిరి చేస్తామని హెచ్చరించారు.

# భారతీయ జనతా పార్టీ పశ్చిమబెంగాల్ పుదుచ్చేరి మరియు అస్సాం రాష్ట్రాల్లో ఘన విజయం సాధించడంతో బిజెపి సదాశివపేట మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో

**టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు**



మే 05 (జర్నలిస్ట్ ఫైల్) సంగారెడ్డి ప్రతినిధి : ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ టీ.ఎం.సి ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి బిజెపి నాయకత్వాన్ని స్వీకరించిందని అలాగే మమతా బెనర్జీ యొక్క అరాచక ప్రభుత్వాన్ని 2/3 మెజారిటీతో ప్రజలు ఓడించారని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు భద్రంగా ఉన్నామన్న భావంతో బిజెపికి ఓటు వేస్తున్నారని భారతదేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి విజయం అన్నారు మహిళా రిజర్వేషన్



బిల్లును వ్యతిరేకించిన ఇండి గ్రూప్ సభ్యులు డిఎంకె, టీఎంసీ మరియు లెఫ్ట్ పార్టీలు ఘోరంగా ఓటమిపాలయ్యాయని రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరవేస్తామని అన్నారు. తర్వాత మే 10న జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో బహిరంగ సమావేశానికి పోలింగ్ బూత్ వారీగా బయలుదేరి వారి సంఖ్యను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవూరు సంగమేశ్వర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, పట్టణ బీజేపీ ఇన్చార్జి కే శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి హోసన్న గారి శ్రీశైలం, కూర్చుని సతీష్,నేనావత్ పురం సింగ్, ఉల్లిగడ్డల నాగన్న, శ్రీకాంత్ రాజ్ ,జి శివలింగం, నవీన్, కుమార్, ధారా రాజేష్, సిహెచ్ శ్రీనివాస్, విక్రం రెడ్డి, ప్రవీణ్,సాంబశివ,గణపురం శేఖర్, శివ,హరికృష్ణ,పవన్ మరియు వరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును కలిసి సన్మానించిన సర్పంచ్ సతీష్ ముదిరాజ్



మే 05 (జర్నలిస్ట్ ఫైల్) సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును తన అనుచర గళంతో కలిసి తెర్పోల్ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పులిమామిడి రాజు చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా పులిమామిడి రాజు గుర్తింపు పొందారని అన్నారు. గ్రామాల అభివృద్ధి మరియు పట్టణాల ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ తనపై చూపిన గౌరవానికి సర్పంచ్ సతీష్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ ప్రభు సార్, మోహన్, ఉప సర్పంచ్ మల్లేశం , పాండు, రాజు, కిష్టయ్య, అంజయ్య, ఆంజనేయులు, మంజూరు, మహబూ, శ్రీను, కార్తీక్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, అఖిల్, సోమశంకర్, మొయిజ్ మరియు కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులకు భారీ నష్టం

**: మాజీ ఎంపీ నామ**

**- ధాన్యం కొనుగోలు, ఎగుమతుల్లో జాప్యం తగదు : మాజీ ఎంపీ నామ**

**పంట నష్ట పోయిన రైతులకు తక్షణ నష్ట పరిహారం అందించాలి : మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, అకాల వర్షంపై బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు జాప్యం వల్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం, మొక్కజొన్న అలాగే ఉండిపోయాయని, కొన్ని చోట్ల పట్టాలు అందుబాటులో లేక ధాన్యం తడిసిపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదని, నాడు కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు అధిక సంఖ్య లో ఏర్పాటు చేయడంతో పాటు, ఖమ్మం జిల్లా బోనకల్‌లో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా పరిశీలించి నాటి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. నేడు అనేక చోట్ల పంటను కోసి కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నపై కప్పిన పట్టాలు గాలికి లేచి పోవడంతో వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని నామ పేర్కొన్నారు. అలాగే కాంటాలు వేసి ఉన్న బస్తాలు ఎగుమతి చేయకుండా అలాగే ఉంచడంతో అవి కూడా తడిసిపోయాయని గ్రామానికి చెందిన రైతులు తెలిపారన్నారు. ముఖ్యంగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కొందరు చెత్తకు నిప్పు పెట్టగా, అవి పక్కనే ఉన్న పొలాలకు వ్యాపించి కాంటాలు వేసిన వందలాది క్వింటాళ్ల మొక్కజొన్న బస్తాలు, మొక్కజొన్న కంకులు దగ్ధమయ్యాయని తెలియజేశారు. అదే గ్రామం లో మేతకు వెళ్లిన గొర్రెలు మంటల్లో గాలి ఆడక చనిపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తగిన సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణ పరిహారం ప్రకటించాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో రైతులు పంట నష్టపోయినట్లు సమాచారం వస్తోందని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ధైర్యంగా ఉండాలని నామ సూచించారు.

## మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు గళ్ళా మాధవి ఆదేశాల మేరకు, నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో "మహిళా గ్రీవెన్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, స్థానిక ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల, అంగన్వాడీ అధ్యక్షురాలు నంది సరస్వతి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పంచుమర్తి కల్పన, టీడీపీ పార్లమెంట్ సెక్రటరీ గంటా మౌళిక పాల్గొని అర్జీలు స్వీకరించారు.

మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అర్జీలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. మహిళలకు అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళలకు తమ సమస్యలు వెల్లడించే వేదిక కల్పించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పార్ట్ బి శిక్షణ



బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ): బ్రహ్మంగారిమఠం మండలం నంది పల్లెలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయం పైన శిక్షణ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పిఎండిఎస్ వేసుకోవడం వల్ల పంటలకు మంచి దిగుబడి వస్తుందని ఈపిఎండిఎస్ 30 రకాల విత్తనాలను మిశ్రమం చేసుకొని భూమిలో చల్లిన 45 రోజులకు పంటను కలియదున్నితే మనం వేసుకునే ప్రధాన పంటకి మంచి పోషకాలు అందిస్తాయని అదేవిధంగా భూమిలో కూడా సారవంతం పెరుగుతుందని ఇలాంటి పద్ధతులు రైతులు పాటించకుండా రసాయన పురుగు మందులు వాడటం వల్ల భూమిలో పోషకాలు పూర్తిగా తగ్గుతున్నాయని చెరువులు కూడా నీటి శాతం తగ్గిపోతుందని బెంగుళూరు చెన్నై వంటి పట్టణాలలో త్రాగునీరు కూడా దొరకడం లేదని తెలుగంగ కాలువ ద్వారా చెన్నైకి మన ప్రభుత్వం త్రాగునీరు అందిస్తుందని రాబోయే కాలంలో తీవ్రంగా కరువును ఎదుర్కోబోతున్నామని అందువల్ల భూమిని అందరము కాపాడుకోవాలని తెలియజేశారు అలాగే నీరు లేనటువంటి వర్షాధార పొలాలలో విత్తనాలను ఫెల్లెటైజేశన్ చేసి చల్లుకోటం మంచిదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్చార్జీలు డి ఎం ఎం టి ఐ సి ఆర్ పి లు వి ఏ ఏ లు వి హెచ్ ఎ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి నిప్పు తెప్పించిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం మంగళవారం శుక్రవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవం నిర్వహిస్తామని మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆదేశాల మేరకు అమ్మవారి రథమును నిరుస్తున్నామని తెలిపారు. అక్కడ జరుగుతున్న రథోత్సవ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం విలేకరుల సంఘం ఉపాధ్యక్షుడు అంబిశెట్టి వెంకటసుబ్బయ్య పసుపులేటి సుధాకర్ పసుపులేటి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా కార్యక్రమాలపై పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సమీక్ష



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 'స్వయం' బ్రాండ్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ బ్రాండ్ ద్వారా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు ఒక ప్రామాణికత ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ ,బ్రాండింగ్ కల్పించి, ఆన్లైన్ ఆఫ్లైన్ వేదికల ద్వారా విస్తృతంగా మార్కెటింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

మెప్మా కార్యకలాపాలపై గౌరవ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మెప్మా మిషన్ డైరెక్టర్, ఏఎండి, ఎస్ఎంఎం ఇతర మెప్మా అధికారులతో మంగళవారం ఏ.పి.సి.ఆర్.డి.ఏ భవనమునందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొబైల్ బుక్ కీపింగ్, మన డబ్బులు మన లెక్కలు, ఈఎంసిపి, యాన్యువల్ లైవ్లీహుడ్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు తెలిపారు. ఎస్ హెచ్ జి స్వయం సహాయక సంఘాల జీవనోపాధిని మెరుగుపరచడానికి, వారి తలసరి ఆదాయం పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు.

అందులో భాగంగా మెప్మా మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ, మంత్రి కి 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తుల అభివృద్ధి, ప్రమాణీకరణ, ప్యాకేజింగ్, బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ వ్యూహాలపై సమగ్రంగా వివరణ ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ల నుండి 10--15 రకాల ఉత్పత్తులను ఎంపిక చేసి, వాటిని పూర్తిగా ప్రామాణీకరణ చేస్తూ ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ గుర్తింపు ప్రతిబింబించేలా రూపకల్పన చేసిన నమూనాలను చూపించారు.

సమీక్షలో భాగంగా ఎంపిక చేసిన ఉత్పత్తులన్నింటి మోడల్స్, ప్రతిపాదిత ప్యాకేజింగ్, బ్రాండింగ్ నమూనాలు, రాష్ట్ర బ్రాండ్ ప్రతిరూపంతో కలిసి ప్రదర్శించారు. 'స్వయం' బ్రాండ్ కింద సిద్ధం చేసిన ఉత్పత్తులను ఆన్లైన్ ప్లాట్ఫార్మ్ మరియు ఆఫ్లైన్ స్టోర్ల ద్వారా విక్రయించే వ్యూహాన్ని కూడా ఎండీ మేడమ్ వివరించారు.

స్వయం బ్రాండ్ ద్వారా ఉత్పత్తులకు ఆఫ్లైన్ ఆన్లైన్ మార్కెట్లలో విస్తృత ప్రాచుర్యం లభించి, మహిళా సభ్యులకు స్థిరమైన మరియు మెరుగైన ఆదాయం లభించే అవకాశం ఉందని సమావేశంలో తెలియజేశారు. స్వయం సహాయక సంఘాలన్నిటికీ ఈ సౌకర్యాన్ని దశల వారీగా విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎండీ వివరించగా, మంత్రి ఈ చర్యలను అభినందించారు. పట్టణ మహిళలకు సుస్థిర ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించడంతో పాటు 'స్వయం' బ్రాండ్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# జలధార-జలహారతితో భూగర్భ జలాలు పెరగాలి



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): జలధార – జల హారతి కార్యక్రమంతో జిల్లాలో భూగర్భ జలాలు పెరగాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. జలధార – జల హారతి కార్యక్రమంపై మంగళవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన పనులు నీటి వనరుల నిల్వలు పెంచడానికి, నీటిని సంరక్షించడానికి, సాగు నీటి వ్యవస్థ బలోపేతం కావడానికి తోడ్పడాలన్నారు.

ప్రతి మండలంలో చిన్న నీటి తరహా చెరువులు, వాటికి సంబంధించిన ఫీడర్ కాలువలను పూర్తిగా పునరుద్ధరించుటకు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. గత ఆరు నెలల్లో భూగర్భ జలాలు, ప్రస్తుత భూగర్భ జలాలు విశ్లేషించి వం- ్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్న మండలాల్లో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు జలధార జలహారతి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు.

ఫీడర్ కాలువల పునరుద్ధరణ పనులను ఉపాధి హామీ పథకం కింద వేతనదారుల ద్వారా చేపట్టాలని అన్నారు. కాలువలపై ఆక్రమణలు, కాలువలు మూసుకుపోవడం, లేదా పంటలు వేసి వాటిని వినియోగించడం వంటి అంశాలు ఉంటే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, ఫీడర్ కాలువలను పూర్తిగా పునరుద్ధరించి భూగర్భ జలాలు పెంచాలని అన్నారు. గొలుసుకట్టు చెరువులపైనా శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే మంజూరు చేసిన పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని తద్వారా వర్షాలు కురిసే సమయంలో మంచి ఫలితాలు సాధించగలమని, అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని చెప్పారు.

## పేద కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి : చీఫ్ విప్ జీవీ



వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):సీఎం సహాయనిది పేదల పాలిటి పెన్నిదని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 76మంది లబ్ధిదారులకు, 54లక్షలు 72 వేలు చెక్కులను మంగళవారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీకి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి వైకుంఠపురంలో... వార్షిక బ్రహ్మోత్సవములు



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): భక్తుల పాలిట కొంగుబంగారమై, ఆపద మొక్కులవాడిగా నిత్య కల్యాణ మూర్తిగా విరాజిల్లుతూ,డెల్టాప్రాంతంలో ద్వితీయ తిరుపతిగా భాసిల్లుతున్న శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి, వార్షిక బ్రంహ్మోత్సవాలు ఈనెల 6వ, తేదీనుండి 12వ, తేదీ వరకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ సహాయ కమీషనర్ వి. అనుపమ పేర్కొన్నారు. ఉత్సవాల ప్రాధాన్యతా క్రమంలో, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విశేష విద్యుత్ దీప అలంకారములతొ ఆలయం ఉత్సవ శోభను సంతరించుకుంది. అనునిత్యం పట్టణంలోని భక్తులతొపాటు, చుట్టుప్రక్కల గ్రామాల నుండి తరలివచ్చే భక్తులతొ అలరాడే ఆలయం వైకుంఠపురంలో,వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా, 6వతేదీ అంకురారోపణ ధ్వజారోహణ, 7న, స్వామివారి శేష వాహన గ్రామోత్సవం, 8న, గరుడ వాహన గ్రామోత్సవం, 9వ తేదీ సాయంత్రం ఎదురుకోల ఉత్సవం, అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికల్యాణమహోత్సవం, పదవ తేదీ గరుడ వాహన గ్రామోత్సవం, ఆరోజు సాయంత్రం వైభవంగా పట్టణంలో దివ్య రథోత్సవం, వసంతోత్సవం శ్రీ చక్ర స్నానం, 12న ద్వాదశ ప్రదక్షిణలు, ఏకాంత సేవా కార్యక్రమాలతొ ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాల ప్రాధాన్యత క్రమంలో ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రాధాన్యతను చాటుకోనున్నాయి. వేసవి ని దృష్టిలో ఉంచుకుని భక్తుల మౌలిక సదుపాయాల కల్పనకు తగు ప్రాధాన్యం కల్పించినట్లు ఆలయ ఈవో వి అనుపమ ఏర్పాట్ల పరిశీలన క్రమంలో పేర్కొన్నారు.

## రేషన్ కార్డు సభ్యులందరూ ఇకెవైసి చేయించుకోవాలి

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): రేషన్ కార్డులోని సభ్యులందరూ తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ తెలిపారు. ఇకెవైసి పూర్తి చేసుకొనుటకు ఇప్పటికే అనేక సార్లు అవకాశం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు జిల్లాలో మొత్తం 5,92,889 రేషన్ కార్డు ఉన్నాయని, రేషన్ కార్డులోని సభ్యులందరూ తప్పనిసరిగా ఇకెవైసి పూర్తి చేసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికీ కొంత మంది ఆ ప్రక్రియను పూర్తి చేసుకోలేదని చెప్పారు. జిల్లాలో అన్ని రేషన్ కార్డులలో గల 16,74,646 మంది సభ్యులు ఉండగా ఇప్పటి వరకు 16,43,743 మంది మాత్రమే ఇకెవైసి చేసుకున్నారని చెప్పారు. ఇంకా 20,993 మంది ఇకెవైసి చేయించుకోవలసి ఉందన్నారు. ఈ సారి చివరి అవకాశంగా మిగిలిన 20,993 మంది రేషన్ కార్డుదారులు వారికి సమీపంలో గల రేషన్ షాపులలో గాని, సచివాలయంలో గానీ సంప్రదించి వెంటనే ఇకెవైసి పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇకెవైసి చేసుకోనివారికి భవిష్యత్తులో రేషన్ పంపిణీ విషయంలో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు.

# 8న తెనాలిలో మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవం

○ అరవిందా ఆర్ట్స్ ఆధ్వర్యంలో...

**మహాపురుషుడు మండలి నాటక ప్రదర్శన**



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):మండలి వెంకట కృష్ణారావు నేటిరాజకీయ నాయకులకు,రేపటి తరాలకు, నిస్వార్ధనేతగా ఆదర్శమని ఆమహనీయుని శత జయంతి ఉత్సవాలు తెనాలిలో ఘనంగా నిర్వహించనున్నట్లు బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ బాధ్యులు చందు సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక గాంధీనగర్ లోని సిపిఐ కార్యాలయంలొ మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ చందు సుబ్బారావు మాట్లాడుతు వెనుకబడిన దివిసీమ ప్రాంతాన్ని, దివ్యసీమ గా మార్చడానికి జీవిత కాలం శ్రమించిన మహనీయుడు, మండలి వెంకటకృష్ణారావు, శత జయంతి ఉత్సవాలు ఈనెల తొమ్మిదవ తేదీ శనివారం సాయంత్రం శ్రీ రామకృష్ణ కవి కళాక్షేత్రంలో బొల్లిమంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారు మండలి వెంకటకృష్ణారావు జీవిత కథను ఆధారంగా, డాక్టర్ ధీర్గాసి విజయభాస్కర్ రూపొందించిన మహా పురుషుడు మండలి, అనే నాటకం ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అరవింద ఆర్ట్స్ అధినేత, మహా పురుషుడు మండలి నాటకం దర్శకులు గంగోత్రి సాయి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం నుండి, మండలి వెంకటకృష్ణారావు జీవిత పయనంలో చోటు చేసుకున్న, పలు అంశాలతో రూపొందించిన మహా పురుషుడు మండలి,నాటకం, 45 మంది కళాకారులతో, నేటి ఆధునిక,ఎఐ టెక్నాలజీతో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నాటకాన్ని తిలకించి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రచార బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బొల్లి ముంత కృష్ణ, మొవ్వ సత్యనారాయణ, గరికపాటి సుబ్బారావు మధుకర్, చందు సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి వితరణ



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) : అవసరాన్ని గుర్తించి ఇబ్బందులను గమనించి ఆర్థిక చేయూత నివ్వడంలో గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళీ సేవా హృదయం మరి కొందరికి స్ఫూర్తిగా నిలుస్తందనే చెప్పాలి. స్థానిక రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ పాయింట్ లొ, మంగళవారం ఆటో డ్రైవర్,రైస్ కాలనీ నివాసి జి. శ్రీనివాస్ జీవనపరిస్థితి తెలుసుకుని,గణేష్ యూత్ సభ్యులు ఆర్థికంగా అండగా నిలిచారు. గత 20 ఏళ్లుగా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న శ్రీనివాస్ ఇటీవల ప్రమాదానికి గురై,కాలికి గాయమవడంతో, జీవనం కష్టతరంగా మారింది.ఈ నేపథ్యంలో శ్రీనివాస్ పరిస్థితిని తెలుసుకున్న,తక్షణమే స్పందించిన అంగలకుదురు గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి బాధితుడికి రూ. 15,వేలు నగదు, నిత్యవసర సరుకులను పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ, "మనిషి కష్టంలో ఉన్నప్పుడు తోడుగా నిలబడటం, తోటి మనిషిగా ఉన్నంతలొ తోడ్పడటం బాధ్యతని, వ్యక్తిగతంగా సహాయం చేయడంతో పాటు, ప్రభుత్వ పరంగా కూడా అవసరమైన సహాయం అందేలా ప్రయత్నిస్తాంమన్నారు.

ఈ కార్యక్రమంలొ ముప్పవరపు సాంబశివరావు, నవీన్, రైల్వే ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు సురేష్ గాజులవర్తి, వైస్ ప్రెసిడెంట్ నాగ, సుభాని, బాబు, యేసు, ఉద్దండం, యేసు రాజు, శంకర్, శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమమార్కులు సాధించారు... సత్కారాలు పొందారు




ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కావడం... ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం మోగించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సత్కరించి అభినందించారు. మంగళవారం ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ జీవితంలో అత్యంత క్రియాశీలకమైన దశ పదవ తరగతి అన్నారు. పదవ తరగతిలో చక్కని విద్యాబుద్ధులు నేర్చుకుని ఉత్తమ మార్కులు సాధించడం గొప్ప విషయమని అభినందించారు. ఇదే స్ఫూర్తి, పట్టుదల భవిష్యత్తు చదువులకు కూడా ఉండాలని ఆయన సూచించారు. పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. జీవితం మీ చేతిలోనే ఉందని ఆయన చెప్పారు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని దాన్ని సాధించుటకు తపనతో కృషి చేయడం వలన విజయం సాధిస్తారని అన్నారు. భవిష్యత్తులో మంచి విజయాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు ఆ ఫలితాలు అందజేయాలని, వారిలో ఆనందాన్ని నింపాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖను సమున్నత స్థాయికి తీసుకు వెళ్ళుటకు కృషి చేస్తుందన్నారు. పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఉన్నత విద్యావంతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. కార్పొరేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను రూపకల్పన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే మంచి పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, పదవ తరగతికి వంద రోజుల ప్రణాళికను అమలు చేసి చక్కని ఫలితాలు పొందుటకు కృషి చేయడం జరిగిందని చెప్పారు. ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడాలని భావిభారత పౌరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికని అలవరుచుకోవాలన్నారు. కష్టేఫలి సిద్ధాంతాన్ని నమ్ముకొని కృషి చేయాలని తద్వారా ఫలితాలు వస్తాయని అన్నారు. శత శాతం ఫలితాలు సాధించిన పాఠశాలకు అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరాలంటే ప్రణాళికలతో విద్యను అభ్యసించి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎలా చేరుకోవాలో మెలుకువలు తెలుసుకోవాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితంగా అందించడంతోపాటు అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ఒత్తిడి లేని విద్యను అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదలపై సీఎం చంద్రబాబు హర్షం



○ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని ముఖ్యమంత్రి వ్యాఖ్య

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ రైల్వే శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదలపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "ఏపీ విజ్ఞప్తిని మన్నించి చారిత్రాత్మక గెజిట్ విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖ కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస–ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రాన్ని మారుస్తుంది. నూతనంగా ఏర్పాటైన విశాఖ డివిజన్, రాయగడ డివిజన్ ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి దోహద పడుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కోంగడ్‌లో బీజేపీ ఓటు శాతం గణనీయ పెరుగుదల



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్ ):** తాజా పోలింగ్‌లో కోంగడ్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఓటు శాతం గణనీయంగా పెరిగినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఫలితాన్ని అభివృద్ధి అజెండాపై ప్రజల్లో పెరుగుతున్న మద్దతుకు నిదర్శనంగా పేర్కొన్నారు.

కోంగడ్ నియోజకవర్గానికి పార్టీ ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న డాక్టర్ దిలీప్ కిలారు మాట్లాడుతూ, పార్టీ సాధించిన మెరుగైన ఫలితానికి క్షేత్రస్థాయిలో కార్యకర్తల నిరంతర శ్రమ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమర్థవంతమైన అవగాహన కల్పించడం, స్థానిక మౌలిక వసతులు మరియు ప్రజా సేవల అంశాలపై నిరంతరంగా కృషి చేయడం కారణమని చెప్పారు.

ఎన్నికల సమయానికే పరిమితం కాకుండా ఏడాది పొడవునా ప్రజల మధ్య పార్టీ కార్యకలాపాలు కొనసాగాయని, దీనివల్ల ప్రజలు–పాలన మధ్య దూరం తగ్గిందని తెలిపారు. "మా ఓటు శాతం పెరగడం మా కృషికి లభించిన వినయపూర్వక గుర్తింపు. కోంగడ్ ప్రజలకు మరింత శ్రద్ధతో సేవ చేయాలనే సంకల్పాన్ని ఇది బలపరుస్తోంది" అని పేర్కొన్నారు.

బీజేపీ ఇప్పుడు నియోజకవర్గ ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా నిలిచిందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్" లక్ష్యాలతో సమగ్ర అభివృద్ధిని సాధించాలన్న పార్టీ విధానానికి ఈ ఫలితాలు అనుగుణంగా ఉన్నాయని చెప్పారు.

భవిష్యత్తులో కూడా కోంగడ్ నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత బలాన్ని మరింత పెంచడంతో పాటు స్థానిక సమస్యలను ఉన్నత స్థాయిలో ప్రస్తావిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని పార్టీ నాయకులు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



○ ఆశా కార్యకర్తలకు వైద్యాధికారిణి డాక్టర్ నక్కా సుశాన్ గ్రేస్ సూచనలు

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్ ):** గర్భిణీ స్త్రీలకు సమయానుకూలంగా మెరుగైన వైద్య సేవలు అందించడం అత్యంత అవసరమని నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నక్కా సుశాన్ గ్రేస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆశా కార్యకర్తలతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో గర్భిణీ స్త్రీలను వెంటనే నమోదు చేసి, వారికి అవసరమైన వైద్య సేవలను అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలతో పాటు చిన్నారులకు కూడా నిర్దేశిత సమయాల్లో టీకాలు తప్పనిసరిగా వేయాలని సూచించారు. వేసవి కాలంలో గర్భిణీలు, చిన్నారులు ఎండలో బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

పట్టణ యూఎల్బీ సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో నీటి నిల్వలను ఆరోగ్య సిబ్బంది పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. దోమల లార్వా నివారణలో ప్రజల సహకారం కీలకమని తెలిపారు. "చెక్–క్లీన్–కవర్" విధానాలను తప్పనిసరిగా పాటించాలని, నిల్వ నీటిలో మడ్డి ఆయిల్ లేదా వాడిన వంటనూనె వేయడం ద్వారా లార్వాలను నివారించవచ్చని వివరించారు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మలేరియా సూపర్వైజర్ బండారు మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, వెక్టర్ హైజిన్ యాప్‌ను ఆరోగ్య సిబ్బంది సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ చింతల ప్రసన్నపుష్పలత, ఏఎన్ఎంలు అక్కమ్మ, జాగర్లమూడి నాగేశ్వరమ్మ, చెన్ను చంద్రమ్మ, షేక్ జంషాద్ బేగం, అంబటి సుమతి, కొండమ్మ, ఆశా కార్యకర్తలు రాణి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ఉపాధ్యాయులు మద్దతుగా నిలవాలి : ఎమ్మెల్సీ ఆలపాటి

○ గుంటూరులో ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరులోని జెకెసి కళాశాల ఆడిటోరియంలో కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కృష్ణా–గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో 55కి పైగా జీఓలను తీసుకువచ్చారని, ఉపాధ్యాయుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఉపాధ్యాయులను తయారు చేసిన గొప్ప గురువుగా ఆయన సేవలను అభినందించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు అనుకూలంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో జీతాల చెల్లింపుల్లో ఆలస్యం జరిగేదని, ఇప్పుడు మాత్రం సకాలంలో జీతాలు చెల్లిస్తూ ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఆధ్వర్యంలో అమలు చేసిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతమై, పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత శాతం నమోదైందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఫలితాలు మెరుగుపడటాన్ని అభినందిస్తూ లోకేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మోడల్ పాఠశాల విధానం ప్రవేశపెట్టి విద్యా రంగంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన రూ.31 వేల కోట్ల బకాయిలలో ఇప్పటికే రూ.21 వేల కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందని వివరించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఈ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ, 2015 నుంచి 2021 వరకు తన ఎమ్మెల్సీ పదవీకాలంలో అనేక కీలక నిర్ణయాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. సుమారు 12,550 పండిట్ పోస్టుల అప్‌గ్రేడేషన్, 398 వేతన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, మున్సిపల్ ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలు (జీఓ 506, 507), ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాల చెల్లింపు వంటి అంశాల్లో కృషి చేసినట్లు చెప్పారు.

అదేవిధంగా మున్సిపల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా, కాంట్రాక్ట్ లెక్చరర్ల జీతాల పెంపు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల జీతాల కోసం రూ.600 కోట్లు మంజూరు చేయించడం వంటి చర్యలను వివరించారు. కేజీబీవీ మరియు ఇతర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశానని, భవిష్యత్తులో కూడా అదే విధంగా ఉపాధ్యాయుల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి ఆక్టా రాష్ట్ర అధ్యక్షులు కోండ్రు మోహన్ రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో చెరుకూరి సుభాష్ చంద్రబోస్, బొనిగల హైమారావు, మధుసూదన్ రావు, గుత్తా శ్రీనివాసరావు, ప్రభాకర్ రావు, రవిచంద్ర, కరిముల్లా చౌదరి, వీరయ్య, శ్యాంబాబు, తులసి విష్ణు ప్రసాద్ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి వెయ్యికి పైగా ఉపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమస్యలు లేని విద్యా వ్యవస్థ కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించాలి : ఫోర్టో



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్రంలో సమస్యలులేని విద్యా వ్యవస్థను రూపకల్పన చేసి ఉన్నత సమాజ నిర్మాణానికి బాటలు వేయాలంటే విద్యారంగంలోని ప్రస్తుత సమస్యలను సమగ్రంగా పరిష్కరించడం అత్యవసరమని ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్ (ఫోర్టో) పేర్కొంది. ఈ నేపథ్యంలో రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్యాశాఖ తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఫోర్టో రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ, పురపాలక, నగరపాలక, సాంఘిక సంక్షేమ, గురుకుల, ఆదర్శ, కేజీబీవీ తదితర పాఠశాలల్లో విధానపరమైన మరియు పరిపాలనా అసమానతలు కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భిన్న వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి సమాన విధానాలు అమలు చేయాలని సూచించారు.

2026–27 విద్యా సంవత్సరాన్ని "సమస్యలేని విద్యా సంవత్సరం"గా ప్రకటించి, స్పష్టమైన లక్ష్యాలు, సమయపట్టిక, బాధ్యతలతో కూడిన సమగ్ర రూట్ మ్యాప్ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు చేయడం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(ఎ) ప్రకారం సమాన విద్య అందించడం, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయడం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరారు.

అర్హత గల ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్, ఎస్‌సీఈఆర్టీ లెక్చరర్ పదోన్నతులు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న హెచ్‌ఎమ్, పీఈటీ, ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సూచించారు. బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను పూర్తిగా విముక్తి చేసి వారానికి గరిష్టంగా 30 పీరియడ్స్‌కు మాత్రమే బోధన పరిమితం చేయాలని పేర్కొన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో 1:30, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1:35, ఉన్నత పాఠశాలల్లో 1:40 ఉపాధ్యాయ–విద్యార్థి నిష్పత్తి అమలు చేయాలని, ఆ పరిమితి దాటినపుడు అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ప్రాథమికోన్నత పాఠశాలలో కనీసం ఒక తెలుగు పోస్టు, ప్రతి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మోడల్ స్కూల్స్, డైట్ కళాశాలలు, యూఎల్‌బీ పరిధిలో అర్బన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టుల సృష్టి, డీఎస్సీ నియామకాలు పూర్తయ్యే వరకు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం, సీబీఎస్‌ఈ పాఠశాలల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ ఉపాధ్యాయుల జీపీఎఫ్ ఖాతాల ప్రారంభం, నోషనల్ ఇన్‌క్రిమెంట్లు మంజూరు, పదవ తరగతి మూల్యాంకన రెమ్యునరేషన్ విడుదల వంటి ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. భాషా పరిరక్షణ దృష్ట్యా తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలు సమాంతరంగా కొనసాగాలని, 1 నుండి 8వ తరగతి వరకు రెండు మాధ్యమాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో డైట్ కళాశాలల్లో కన్నడ సీట్లు, శ్రీకాకుళం జిల్లాలో ఒడియా అధ్యాపకుల నియామకం వంటి ప్రాంతీయ అవసరాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

మొత్తం 39 అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఫోర్టో రాష్ట్ర నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా రంగ బలోపేతమే రాష్ట్ర భవిష్యత్తు బలోపేతమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రటరీ జనరల్ అంకాల్ కొండయ్య వెంకటరెడ్డి, ఏపీఎంటీఎఫ్ వెంకట్రెడ్డి, ఎస్ రామాంజనేయులు, కేటీఆర్ గిరిజాపతి, మాగంటి శ్రీనివాసరావు, మొహమ్మద్ హుస్సేన్, విజయలక్ష్మి, ఎస్ పెద్దన్న, ఎం మీరయ్య, జి శ్రీనివాసరావు, చల్ల గుండ్ల శ్రీనివాసరావు, గాండ్లపర్తి శివానంద రెడ్డి, దొడ్డ బసప్ప, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో క్వాంటమ్ టెక్నాలజీ : ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న పిలుపు

○ ఎస్ఆర్ఎం లో ఆధ్వాన్స్ డ్ అల్గారిథమ్స్ వర్క్ షాప్

○ ఐబీఎం క్వాంటమ్ టెక్నాలజీ నిపుణులతో సమగ్ర శిక్షణ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్ ):** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మంగళవారం అడ్వాన్స్ డ్ క్వాంటమ్ అల్గారిథమ్స్ వర్క్ షాప్ జరిగింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్ షాప్ నకు దేశం నలుమూలల నుంచీ సుమారు 300 మందికి పైగా విద్యావేత్తలు, పరిశోధక శాస్త్రవేత్తలు, వివిధ రంగాల నిపుణులు హాజరయ్యారు. ఐబీఎం నుంచి విచ్చేసిన క్వాంటమ్ టెక్నాలజీ నిపుణులు పలువురు క్వాంటమ్ టెక్నాలజీ, అల్గారిథమ్స్ అభివృద్ధిపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి పీఎస్ ప్రద్యుమ్న వర్క్ షాప్ నకు హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

మన దేశంలో సంపద సృష్టి జరగాలంటే అధునాతన టెక్నాలజీ అభివృద్ధి జరగాలనీ, క్వాంటమ్ టెక్నాలజీ, అల్గారిథమ్స్ అభివృద్ధి వల్లనే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చాట్ జీపీటీ అందుబాటులోకి వచ్చాక వివిధ రకాల సమస్యలకు పరిష్కారం లభించినట్లే, క్వాంటమ్ టెక్నాలజీతో కూడిన కంప్యూటర్లు అందుబాటులోకి వస్తే మన దేశ స్వరూపమే మారిపోతుందన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ ఆందరికీ అందుబాటులో ఉండాలనీ, యువ శాస్త్రవేత్తలు, టెక్నాలజీ నిపుణులు టెక్నాలజీని అభివృద్ధి పరిచే విషయంలో శ్రద్ధ చూపాలన్నారు.

ఉదయం 10 గంటలకు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ స్వాగతోపన్యాసం ద్వారా వర్క్ షాప్ను ప్రారంభించారు. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ అమరావతి క్వాంటమ్ వ్యాలీ, క్వాంటమ్ ఆవిష్కరణ సెంటర్ల లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళిక గురించి ప్రసంగించారు. క్యుబిట్ ఫోర్స్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎల్ వెంకట సుబ్రమణియన్ క్వాంటమ్ అడ్వాంటేజ్ గురించి వివరించారు. అనంతరం ఐబీఎం గ్లోబల్ స్ట్రాటజిక్ రీసెర్చ్ డెవలప్ మెంట్ లీడ్ డాక్టర్ నిక్ బ్రాడ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్వాంటమ్ కంప్యూటర్ పనితీరు వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న ఎస్పీ టెల్ ఎగ్జామ్ ఉత్తీర్ణులైన ముగ్గురు గిరిజన పాఠశాల విద్యార్థినులకు సర్టిఫికెట్లతో పాటు ఒక్కొక్కరికీ రూ. 5 వేల నగదు పారితోషికాన్ని అందించారు. విద్యార్థినులు వీ క్రిష్ణవేణి, సీహెచ్ భవానీ, ఆర్ విమోచనలు వీటిని అందుకోగా వీరితో పాటు ప్రిన్సిపల్ భారతి కూడా హాజరయ్యారు.

ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత సంస్థలు సీఎస్ఐఆర్, సీ డాక్, ఎన్ఎస్టిఎల్, వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఎస్పీ టెల్ క్వాలిఫై విద్యార్థులు, టెక్నాలజీ నిపుణులు, పరిశోధక ప్రముఖులందరూ కలిపి సుమారు 300 మందికి పైగా హాజరయ్యారు.

## భూ సమస్యలపై త్వరలోనే పూర్తి పరిష్కారం

○ సిఆర్‌డిఏలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశం

○ విలేకరులతో మాట్లాడిన పెమ్మసాని



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** రాజధాని రైతుల భూ సంబంధిత అంశాలపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రాయనపూడిలోని సిఆర్డిఏ కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు. అనంతరం కేంద్రమంత్రి. పెమ్మసాని. విలేకరులతో మాట్లాడుతూ సి ఆర్ డి ఏ కుకు కొత్త కమిషనర్ గా విజయ రామరాజు ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిషన్ కి రాజధాని సంబంధిత పలు అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా సమీక్ష నిర్వహించుకున్నాము. పెండింగ్లో ఉన్న కొన్ని గ్రామ కంఠాల సమస్యలు, కొన్ని గ్రామాల్లోని మౌలిక వసతులు, తదితరాంశాలపై అధికారులు గ్రౌండ్ లెవెల్ కు స్వయంగా వెళ్లి పరిశీలిస్తే స్థానిక సమస్యలు తెలుస్తాయి అని మాట్లాడాన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్మశానాల ఏర్పాటు తదితర సౌకర్యాలు కల్పించే విధంగా కొత్త కమిషన్‌తో కలిసి అందరం చర్చించాము. రాజధాని పరిధిలోని 29 గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, తద్వారా స్థానిక సమస్యలు అర్థం అవుతాయని కమిషనర్‌కి త్రిసభ్య కమిటీ తెలియజేసింది. ఏదైతే పాలసీని ఏర్పాటు చేశామో, దాని ప్రకారమే సమస్యలకు పరిష్కరిస్తాము తప్ప, వ్యక్తిగతంగా ఎవరికి ఎలాంటి ప్రయోజనం చేయకూడదు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ అసెంబ్లీ సమావేశాల కారణంగా త్రీ మెన్ కమిటీ సమావేశం జరిగి రెండు నెలలు గడిచింది. రోడ్ల నిర్మాణాల వల్ల ఇళ్ళు కోల్పోతున్న వారికి ఎంఎస్పి పాలసీ ద్వారా చేయాలని చర్చించాము. ఆ రోజు వరకు సంబంధించిన కమిటీ గ్రామ కంఠాలకు సంబంధించి, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిష్కరించాలని చెప్పింది చర్చించాము. స్మశానాలు, మంజూరైన మరికొన్ని మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని మాట్లాడాము.

## ప్రముఖ నిర్మాత ఆర్.బి. చౌదరి మృతి పట్ల బీజేపి మాధవ్ దిగ్భ్రాంతి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ 'సూపర్ గుడ్ ఫిలిమ్స్' అధినేత ఆర్.బి. చౌదరి రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధ్వ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. "ఆర్.బి. చౌదరి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారనే వార్త నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. తెలుగు, తమిళ భాషల్లో కుటుంబ సమేతంగా చూడదగ్గ ఎన్నో అద్భుతమైన చిత్రాలను నిర్మించి, చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న గొప్ప నిర్మాతను కోల్పోవడం సినీ రంగానికి తీరని లోటు" అని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయంపై పివియన్ మాధవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ





**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్ ):** మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో విజయవాడలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ మాధవ్ ఆధ్వర్యంలో మంగళవారం భవానీపురంలోని సుజనా చౌదరి కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమైంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పివియన్ మాధవ్ మాట్లాడుతూ బీజేపీపై నమ్మకంతో ప్రజలు మూడు రాష్ట్రాల్లో పట్టం కట్టారని అన్నారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ పాలనకు బెంగాల్ ప్రజలు ముగింపు పలికారని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు కలిగించిందన్నారు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ పుట్టిన గడ్డపై ఒకప్పుడు జనసంఘ్ ఒక్క సీటుతో ప్రారంభమైన ప్రస్థానం, నేడు బీజేపీ చారిత్రాత్మక విజయాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలోని దాదాపు 20 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని, ఇది దేశాభివృద్ధికి నిదర్శనమని అన్నారు.

హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో అస్సాం, పాండిచ్చేరిలో పార్టీ అద్భుత విజయాలు సాధించిందన్నారు. మైనారిటీలు బీజేపీకి దూరంగా ఉంటారనే అపోహను చెరిపేసుతూ, 60 శాతం ముస్లిం జనాభా ఉన్న ప్రాంతాల్లో కూడా పార్టీ 63 స్థానాల్లో 40 స్థానాలను కైవసం చేసుకోవడం విశేషమని వివరించారు. తమిళనాడులో సూపర్ స్టార్ విజయ్ సాధించిన విజయాన్ని కూడా బీజేపీ స్వాగతిస్తోందన్నారు. అమిత్ షా, సునీల్ బన్సల్ వంటి నాయకుల కృషి, కార్యకర్తల త్యాగాల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467